క్లుప్తంగా

ఆర్థికసాయం

లింగాలఘణపురం: మండల కేంద్రానికి చెందిన డిగ్రీ విద్యార్థి గట్టగల్ల కరుణాకర్ పటేల్ గూడెం గ్రామంలో కూలి పనికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. కాగా, సోమవారం జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజిరెడ్డి, నాయకులు గణపతి, జంపన్న, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

రాపోలు ప్రభాకర్ మృతికి దిగ్భ్రాంతి



రాపోలు ప్రభాకర్(ఫైల్)

దేవరుప్పుల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ సోమవారం గుండెపోటుతో మృతి చెందడంతో అధ్యాపకులు, పలువురు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తొర్రూరు పట్టణానికి చెందిన రాపోలు ప్రభాకర్ నెక్కొండ, రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తించారు. అనంతరం బదిలీపై దేవరుప్పుల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. కాగా ప్రతిఏటా అధిక శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడమేగాక వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టి సత్వర ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తోడ్పాటు అందించారు. పోపా తొర్రూరు ప్రతినిధిగా విద్యాభివృద్ధికి పరితపించే ఆయన కళాశాల విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక స్పృహను కలిగించేందుకు ఎన్ఎస్ఎస్ విభాగం, విస్తృత సమాజ రుగ్మతలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ప్రభాకర్ పనితీరును గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం గతేడాది ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపిక చేసి పురస్కారం అందించింది. రాపోలు ఇకలేరు అన్న విషయాన్ని మండలంలోని అన్ని వర్గాల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.

ఆలయంలో పూజలు

చిల్పూరు : మండలంలోని ఫత్తేపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బండలగట్టు శివగిరి శివగంగపార్వతి ఆలయంలో సోమవారం ఆలయ నిర్మాణ దాత, అర్చకులు వేల్పుల లక్ష్మీ గట్టయ్య ఆధ్వర్యంలో వానాకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బిందెలతో నీరు తీసుకొచ్చి గంగాళాల్లో పోశారు. వర్షాలు కురవాలని కోరుకున్నారు.

'ఐదో సారి బీఆర్ఎస్‌దే విజయం'

● ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



జనగామ: గడిచిన నాలుగు విడుతలుగా బీఆర్ఎస్ తరుపున పోటీచేసిన అభ్యర్థులు పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలుపొందారని, ఐదో సారి విజయం కూడా తమదే అని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఓటు వేసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న ఉప ఎన్నికలో మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందుతామనే నమ్మకం బలంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచార సమయంలో పట్టభద్రులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

పోలింగ్ బూత్‌ను సందర్శించిన తీన్మార్ మల్లన్న, డీసీసీ అధ్యక్షుడు

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని అన్ని పోలింగ్ బూత్‌లను సందర్శించారు. ఓటింగ్ సరళి తదితర అంశాలపై చర్చించారు.

పోలింగ్‌ను పరిశీలించిన బీజేపీ అభ్యర్థి

జిల్లా కేంద్రంలోని ఆయా పోలింగ్ కేంద్రాలు, బూత్‌లను బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డితో కలిసి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఓటింగ్ సరళిని పరిశీలించారు.

ప్రజాపాలనపై ప్రజల తిరస్కరణ

● మాజీ మంత్రి దయాకర్‌రావు



దేవరుప్పుల: ఎంపీ, ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఫలితాలతో ప్రజాపాలనపై ప్రజల తిరస్కరణ రుజువు అవడం ఖాయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని కామారెడ్డిగూడెంలో ఎమ్మెల్సీ ఎన్నికల సరళిపై ఆయన ఆరా తీసేందుకు వచ్చి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో మాట్లాడారు. ఆచణలో సాధ్యంకాని హామీలు ఇచ్చి అమలు చేయని తరుణంలో శాశ్వత ప్రాతిపదికన సాగు, తాగునీటి కల్పన కోసం కట్టిన కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వ దుమారం తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్ రామిరెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేషం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, సాయిలు, హన్మంతు,యాదవరెడ్డి, మహేష్, గడ్డం రాజు, భాషిపాక అంజయ్య ఉన్నారు.

నర్మెట: తహసీల్దార్‌ను పోలింగ్ సరళిని అడిగి తెలుసుకుంటున్న ఆర్డీఓ కొమురయ్య



జనగామ: ఓటుహక్కు వినియోగించుకున్న డాక్టర్ సుధాసుగుణాకర్ రాజు కుటుంబ సభ్యులు



బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి



డీసీసీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, ఆయన కోడలు



జనగామ: టీపీసీసీ అధికార ప్రతినిధి రాజిరెడ్డి



జనగామ: కన్నా పర్శరాములు



బచ్చన్నపేట: కేంద్ర ఇంటిలిజెన్స్ అధికారి శివచైతన్య



ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

స్టేషన్‌ఘన్‌పూర్: వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్‌లో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించగా పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. 78.43 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో మొత్తం 2,036 మంది పట్టభద్రులైన ఓటర్లు ఉండగా అందులో 1,597 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ ముస్కు రాజు, ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఏఆర్ఓ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు పోలింగ్ కేంద్రంలో పర్యవేక్షిస్తూ పోలింగ్ సజావుగా సాగేలా తగిన చర్యలు చేపట్టారు. కాగా, ఘన్‌పూర్ పోలింగ్ కేంద్రంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. అలాగే ఘన్‌పూర్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి జయంతి, సీడీపీఓ ఫ్లోరెన్స్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు హెల్ప్‌డెస్క్ విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలతో మాట్లాడారు.

జనగామ మండలంలో..

జనగామ రూరల్: మండలంలోని పట్టభద్రులు పట్టణంలోని 4 సెంటర్లలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏబీవీ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీ మణి నీలిమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నర్మెటలో..

నర్మెట: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండలకేంద్రంలో మొత్తం 1,056 మంది ఓటు హక్కును కలిగి ఉండగా పురుషులు 688, మహిళలు 368 ఉన్నారు. కాగా వివిధ ప్రాంతాలలోని వారు సహితం తరలివచ్చి స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పురుషులు 536, మహిళలు 283 మొత్తం 819మంది ఓటు హక్కును వినియోగించుకోవడంతో పోలింగ్ 77.56 శాతంగా నమోదైంది. ఎండ వేడిమిని లెక్కచేయకుండా చిన్న పిల్లల తల్లులు తొలిసారి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా, పోలింగ్ బూత్‌ను జనగామ ఆర్డీఓ కొమురయ్య పరిశీలించి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



జఫర్‌గఢ్: దివ్యాంగురాలిని విల్‌చైర్‌లో తీసుకెళ్తున్న సిబ్బంది



జనగామ: మసిఉర్ రెహమాన్



చిన్నారిని ఎత్తుకుని ఓటు వేసేందుకు వచ్చిన దంపతులు



జఫర్‌గఢ్‌లో...



తరిగొప్పుల: క్యూలైన్‌లో నిల్చున్న ఓటర్లు

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలోని రెండు బూత్‌లలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసినట్లు తహసీల్దార్ విశాలాక్షి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 1,996 మంది పట్టభద్రులు ఉండగా 1,499 ఓట్లతో 75 శాతం పోలింగ్ నమోదైనట్లు పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన కేంద్ర ఇంటిలిజెన్స్ అధికారి వేముల శివచైతన్య తన ఓటును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని ఎంపీడీఓ రఘురామకృష్ణ సందర్శించగా ఎస్సై కంకల సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట నాయకులు ఉన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సోమవారం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. మండల పరిధిలో 558 మంది పట్టభద్రులు ఉండగా 444 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 79 శాతం పోలింగ్ నమోదైంది.

చిల్పూరులో..

చిల్పూరు: మండలంలో 1,154 మంది పట్టభద్రులు ఉన్నారు. కాగా, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ కేంద్రంలో 908 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ వెంకన్న పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి తహసీల్దార్ సరస్వతి, ఆర్ఐ శ్రీనివాస్, ఎస్సై రాజేందర్‌లను పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సందర్శించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్: మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 1,524 ఓట్లకు గాను 1,175 ఓట్లు పోల్ కావడంతో 77 శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. కాగా, స్థానిక ఎస్సై రవియాదవ్ నేతృత్వంలో బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాన్ని స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, సందర్శించి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: మండలంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం ప్రశాంతంగా ముగిసింది. 1,821 మంది ఓటర్లకు గాను 19, 20 రెండు పోలింగ్ బూత్‌లలో 79.62 శాతం పోలింగ్ నమోదైంది. ఇందులో పురుషులు 944, మహిళలు 506 మంది మొత్తం 1,450 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ బూత్‌లో మండలంలోని పట్టభద్రులైన ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొన్నారు. మొత్తం మండలంలో 1,315 మందికి 921 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 70.03 పోలింగ్ నమోదైంది. స్థానిక ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండలకేంద్రంలో పర్యటించి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి: మండలంలో 2,504 మంది పట్టభద్రుల ఓట్లు ఉండగా 1,885 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. దీంతో 75 శాతం ఓటింగ్ నమోదైంది. అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పులలో 78.53 శాతం పోలింగ్

దేవరుప్పుల: వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నిక పురస్కరించుకొని 78.53 శాతం ఓటరు నమోదైనట్లు సెక్టార్ అధికారి కె లక్ష్మీనారాయణ తెలిపారు. కాగా, మండల వ్యాప్తంగా ఉన్న 1,868 ఓట్లకుగానూ 1,467 ఓట్లు పోలయ్యాయి. రెండు పోలింగ్ కేంద్రాలను పక్కపక్కకు ఏర్పాటు చేయడంతో పురుషులు, మహిళల క్యూ ఇబ్బందులు ఏర్పడడంతో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, స్థానిక ఎస్సై ఎన్. చెన్నకేశవులు ప్రత్యేక చొరవ తీసుకొని చర్యలు చేపట్టారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమందర్‌రెడ్డి పోలింగ్ కేంద్రాలను పరిశీలించి తమ పార్టీ శ్రేణులతో పోలింగ్ సరళిపై ఆరా తీశారు. తహసీల్దార్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ నవీన్‌కుమార్, ఆర్ఐలు రాజు, ఆంధ్రయ్య మౌలిక వసతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టారు.

లింగాలఘణపురంలో..

లింగాలఘణపురం: మండలంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక 78.53 శాతం పోలింగ్ నమోదైంది. 1,677 మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 1,316 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. సీఐ శ్రీనివాసుయాదవ్‌తో పాటు ఎస్సై చింత రాజు శాంతి భద్రతలను పర్యవేక్షించారు. అదేవిధంగా తహసీల్దార్ వినయలత ఆధ్వర్యంలో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ నుంచి జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్‌రెడ్డి ఓటింగ్ సరళిని పర్యవేక్షించగా, బీఆర్ఎస్ నుంచి ఎంపీపీ జయశ్రీఉపేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ ఓటింగ్ సరళిని పర్యవేక్షించారు.



నర్మెట: బారులుదీరిన ఓటర్లు



బచ్చన్నపేట: ఓటు హక్కు వినియోగించుకున్న మమత



చిల్పూరు: మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకున్న కొయ్యడ రజని



నర్మెట: చిన్నారులతో ఓటేసేందుకు వచ్చిన మహిళలు



పాలకుర్తిలో..



నర్మెట: ఓటింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా



చిల్పూరు: క్యూలో ఓటర్లు



రఘునాథపల్లిలో..



స్టేషన్‌ఘన్‌పూర్: సూచనలు ఇస్తున్న ఆర్డీఓ



స్టేషన్‌ఘన్‌పూర్: బారులుదీరిన పట్టభద్రులు



కొడకండ్లలో..



బచ్చన్నపేట: పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న కొమ్మూరి



దేవరుప్పుల: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న గుజ్జుల



లింగాలఘణపురం: బారులుదీరిన పట్టభద్రులు



లింగాలఘణపురం: సమయం ముగియడంతో గేటుకు తాళం వేయిస్తున్న తహసీల్దార్, సీఐ



జనగామ: ఓటేసిన దంపతులు



దేవరుప్పుల: జెడ్పీటీసీ దంపతులు



జనగామ రూరల్: ఓటేసిన పల్లా నీలిమ తదితరులు



స్టేషన్‌ఘన్‌పూర్: ఓటు వేస్తున్న సింగపురం ఇందిర

మనోగతం

● యువ ఓటర్లు.. సీనియర్‌సిటిజన్లు

జనగామ: వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భాగంగా సోమవారం జిల్లాలో జరిగిన ఎలక్షన్‌లో కొత్త ఓటర్లతో పాటు సీనియర్ సిటిజన్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

హైదరాబాద్ నుంచి వచ్చా..



మొదటిసారిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఓటు వేసే అవకాశం రావడంతో ఒక్కరోజు ముందు గానే హైదరాబాద్ నుంచి వచ్చాను. క్యూలైన్‌లో రెండు గంటల పాటు నిరీక్షించి ఓటు వేశాను. చాలా అనుభూతిగా ఉంది.

- ఎం.సాయికుమార్, ధర్మకంచ, టెక్ మహీంద్ర ఉద్యోగి

ఉప ఎన్నికతో మొదలు..



తొలిసారి ఓటు హక్కు ఉప ఎన్నికతో బోనీ కొట్టా. ఓటు వేసేందుకు ఉదయం 9 గంటలకే పోలింగ్ బూత్‌కు వచ్చా. అప్పటికే 40మంది క్యూలో ఉన్నారు. తనకు ఓటు వేసే అవకాశం రావడానికి రెండున్నర గంటల సమయం పట్టింది.

చింతకింది సాయికుమార్, జీపీ కార్యదర్శి, కుందారం

మొదటి సారి..



మొదటి సారి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఓటు వేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఓటు నమోదు చేసుకున్న తర్వాత, ఫైనల్ జాబితా ప్రకటించే లోపు మరోసారి తన ఓటు ఉందా లేదా అని క్రాస్ చెక్ చేసుకున్నా.

- మాచర్ల సంధ్యారాణి, కుర్మవాడ , జనగామ

ఊరి నుంచి వచ్చా..



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓటు వేసేందుకు 12 కిలో మీటర్ల దూరం నుంచి వచ్చా. ఫస్ట్ టైం ఓటు వేసే సమయంలో 52 మంది అభ్యర్థుల జాబితా బ్యాలెట్ పేపర్ చూడడంతో కొత్త అనుభూతికి లోనయ్యా.

- జి.బాలరాజు, ప్రైవేట్ ఉద్యోగి, మరిగడి

ఓటు మన హక్కు..



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా పని చేస్తున్నా. ఓటు మన హక్కుగా భావించాలి. అందుకే ఈ వయస్సులో కూడా వచ్చి గంటన్నర క్యూలైన్‌లో నిలబడి ఓటు సద్వినియోగం చేసుకున్నా.

- కృష్ణమూర్తి, 61 ఏళ్లు, సీనియర్ సిటిజన్, పీఎస్ హెచ్ఎం, కుందారం

ఒక్కసారీ తప్పలేదు..



తనకు ఓటు హక్కు వచ్చిన నాటి నుంచి అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ప్రతీ సారి ఓటుహక్కు వినియోగించుకున్నా. 63 ఏళ్ల వయసులో కూడా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఓటుహక్కు వినియోగించుకొనేందుకు వచ్చి గంట పాటు నిరీక్షించి ఓటు వేశా.

- సుఖేషిని రాణి, 63 ఏళ్లు, సీనియర్ సిటిజన్, రిటైర్డ్ టీచర్, జనగామ

మమ్మల్ని ఆదర్శంగా తీసుకోవాలి..

ప్రస్తుత ఎలక్షన్ల సమయంలో చాలామంది యువత, మధ్య వయస్సు వారు ఓటు వేసేందుకు ఇంట్రస్ట్ చూపించడం లేదు. ఆరుపదుల వయస్సులో తాము పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయడంతో మిగతా వారు ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్ష. ఓటు ఉన్న ప్రతీ ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి రావాలి.

- రాములు, 62 ఏళ్లు, సీనియర్ సిటిజన్, రిటైర్డ్ టీచర్, జనగామ

ఉత్తమ విద్యార్థులకు సన్మానం

కొడకండ్ల: పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన మండల కేంద్రానికి చెందిన షేక్.సుహాన, నర్మెట్ల అశ్వితలను సోమవారం బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. పదో తరగతిలో సుహాన 10 జీపీఏ సాధించగా ఇంటర్మీడిట్ ప్రథమ సంవత్సరం బైపీసీలో అశ్విత 434 మార్కులు సాధించడం అభినందనీయమని నిర్వాహకులు కొనియాడారు. అరుణ్‌గోపాల్, ప్రసన్నకుమార్, అక్బర్, మమతరాణి, సంధ్యారాణి, అశోక్, సౌజన్యలు పాల్గొన్నారు.

నిందితుడి రిమాండ్

లింగాలఘణపురం: మండలంలోని నాగారంలో ఓ మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసం చేసి గర్భవతిని చేసిన కేసులో అదే గ్రామానికి చెందిన బొట్ల ప్రకాశ్‌ను సోమవారం రిమాండ్ చేసినట్లు సీఐ శ్రీనివాసు యాదవ్ తెలిపారు.